క్లుప్తంగా

దోమల మందు పిచికారీ ప్రారంభం

వై.రామవరం: చవిటిదిబ్బలు పీహెచ్‌సీ వైద్యాధికారులు దినేష్, నరేంద్రల పర్యవేక్షణలో మలేరియా టెక్నీషియన్ పల్లాల కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో యార్లగడ్డలో దోమలమందు పిచికారీను ప్రారంభించారు.ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో దోమలమందు పిచికారీ చేయిస్తామన్నారు. మొదటివిడతలో 42 సమస్యాత్మక గ్రామాల్లో పిచికారీ జరుగుతున్నట్టు చెప్పారు. హెచ్‌వీ ఆర్.కళావతి, ఎంఎల్‌హెచ్‌వీ శ్వేత, హెల్త్ అసిస్టెంట్ వీరయ్య, ఏఎన్‌ఎం గంగాభవానీ, ఆశ వర్కరు పొట్టమ్మ పాల్గొన్నారు.

ఉన్నత విద్య అభ్యసించాలి



ఎంఈవో-2 మల్లేశ్వరరావును సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

గంగవరం: వేమనాపల్లి గిరిజన సంక్షేమ శాఖ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం స్వరాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో గురువారం పాఠశాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎంఈవో-2 టి.మల్లేశ్వరరావు, హెచ్‌ఎం నాగేశ్వరరావులు మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని కోరారు. పాఠశాలలో విద్యా ప్రగతి, నైపుణ్యాలను హెచ్‌ఎం స్వరాజ్యలక్ష్మి వివరించారు. యూటీఎఫ్ నేతలు పాల్గొన్నారు.

పాఠశాలకు ఫ్యాన్ల వితరణ



ఫ్యాన్లు అందజేస్తున్న సీఆర్‌పీఎఫ్ అధికారులు

మోతుగూడెం: డొంకరాయి గిరిజన సంక్షేమ బాలికల వసతి గృహానికి, పాఠశాలకు డొంకరాయి సీఆర్‌పీఎఫ్ సిబ్బంది రూ.25 వేలతో 10 సీలింగ్ ఫ్యాన్‌లను వితరణ చేశారు.సీఆర్‌పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ సి.గౌడ, పి.శశికుమార్, ఏఎస్‌ఐలు స్టీఫెన్, రాజశేఖర్, ఏసుపాదం, వర్గేష్, హెచ్‌సీ రాజేందర్, ఉదయ్‌కుమార్ తదితరులున్నారు.

జగనన్న సుపరిపాలన దేశానికే ఆదర్శం



కుందులూరులో జై జగన్ అంటూ నినాదాలు చేస్తున్న నాయకులు, గ్రామస్తులు



కుయిభలో ఎన్నికల ప్రచారంలో గ్రామస్తులతో నాయకులు

- జోరుగా ఎన్నికల ప్రచారం
- గిరిజనుల విశేష స్పందన
- జైజగన్ నినాదాలతో మద్దతు



గొడ్డిపుట్టులో ప్రచారం చేస్తున్న ఎంపీటీసీ సభ్యురాలు సుబ్బలక్ష్మి, నాయకులు



జి.మాడుగులలో ప్రచారం చేస్తున్న వైస్ ఎంపీపీ సత్యనారాయణ, సర్పంచ్ హనుమంతరావు, నేతలు



కందుగాదిలో జై జగన్ అంటూ నినాదాలు చేస్తున్న గ్రామస్తులు, నాయకులు



వలసమామాడిలో వైఎస్సార్‌సీపీకి మద్దతు తెలుపుతున్న గ్రామస్తులు, ఎంపీటీసీ సన్యాసిదొర, నేతలు

పెదబయలు: బొండాపల్లి పంచాయతీ కుయిభ, వెదురుగుప్ప, సంపంగిపుట్టు, చెరువువీది, తాడేపుట్టు ,గిడుగుదేవుడు తదితర గ్రామాల్లో మండల పార్టీ ఉపాధ్యక్షుడు పాంగి సింహాచలం, మాజీ జెడ్పీటీసీ జర్సింగి గంగాభవానీ, నాయకులు గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన గ్రామ సచివాలయం, గ్రామ వలంటీర్ల వ్యవస్థ ద్వారా ప్రజల చెంతకే ప్రభుత్వ సేవలందుతున్నాయన్నారు. జగనన్న పాలన దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి అరకు ఎంపీ అభ్యర్థి తనూజారాణి, అరకు ఎమ్మెల్యే అభ్యర్థి రేగం మత్స్యలింగంను గెలిపించాలని కోరారు. అగ్రో డైరెక్టర్ సన్యాసి, సర్పంచ్‌లు బి.మత్స్యరాజు. జి.కృష్ణారావు, నాయకులు అనిత, ధనలక్ష్మి, కనకరాజు పాల్గొన్నారు.

ముంచంగిపుట్టు: సుజనకోట పంచాయతీ తోటపుట్టు, గొడ్డిపుట్టు, కుమ్మరిపుట్టు తదితర గ్రామాల్లో ఎంపీటీసీ సభ్యురాలు మజ్జి సుబ్బలక్ష్మి, నేతలు గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంతోనే గిరిజన ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాను గుర్తుపై రెండు ఓట్లు వేసి అరకు ఎంపీ అభ్యర్థి తనూజరాణీ, అరకు ఎమ్మెల్యే అభ్యర్థి రేగం మత్స్యలింగంలను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఏఎంసీ డైరెక్టర్ గంగాధర్, కన్వీనర్లు సుందర్‌రావు, తిరుపతిరావు, అర్జున్, కామేశ్వరరావు పాల్గొన్నారు.

చింతపల్లిరూరల్: చిన్నగడ్డ పంచాయతీ పరిధిలో కందులగాధి గ్రామంలో సర్పంచ్ దురియా పుష్పలత, నాయకులతో గురువారం ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ జగనన్న పాలనలోనే గిరిజనుల అభ్యున్నతి జరిగిందన్నారు. ప్రతిపక్ష నాయకులు మోసపూరిత మాటలను నమ్మవద్దన్నారు. ఇంటింటికీ వెళ్లి అరకు ఎంపీ అభ్యర్థి తనూజ రాణీ, పాడేరు ఎమ్మెల్యే అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వరరాజుని ఫ్యాను గుర్తుకు రెండు ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. మండల పార్టీ అధ్యక్షుడు మోరి రవి, కో-ఆప్షన్ సభ్యులు నాజర్ వలీ, పరమేశ్వరరావు పాల్గొన్నారు.

జి.మాడుగుల: మండలంలోని సొలభం, గడుతూరు, గెమ్మెలి, వంజరి, పంచాయతీల్లో గొడ్డ, కుల్లుపాడు, ఊడపాలెం, మద్దులబంద, ఉరుము, గాంధీనగరం, జీఎం కొత్తూరు, సంతబయలు, వై.బి.గొందూరు, కంఠవరం జి.మాడుగుల పలు గ్రామాల్లో గురువారం వైస్ ఎంపీపీ కె.సత్యనారాయణ, సర్పంచ్ ఐసరం హనుమంతరావు, లువ్వాసింగి పంచాయతీ వలస మామిడి, బొండపల్లి, తర్బసింగి, వసబంద, కందులగాది గ్రామాల్లో ఎంపీటీసీ గబ్బాడి సన్యాసిదొర, నాయకులతో గురువారం వేర్వేరుగా ఎన్నికల ప్రచారం చేశారు. వారు మాట్లాడుతూ ప్రజా సంక్షేమం, అభివృద్ధికి జగనన్న పెద్దపీట వేశారన్నారు. పారదర్శకంగా అన్ని వర్గాలకు పథకాలు అందించిన ఘనత సీఎం జగనన్నకే దక్కిందన్నారు. రానున్న ఎన్నికల్లో అరకు ఎంపీ అభ్యర్థి తనూజారాణి, పాడేరు ఎమ్మెల్యే అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వరరాజును గెలిపించాలని గ్రామస్తులను అభ్యర్థించారు. పాడేరు ఎమ్మెల్యే అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వరరాజు శుక్రవారం ఉదయం 11 గంటలకు పాడేరులో నిర్వహించనున్న నామినేషన్ కార్యక్రమానికి గ్రామస్తులు తరలిరావాలని పిలుపునిచ్చారు.పెద్దిపడాల్, నీలకంఠం, ప్రదీప్‌పడాల్, సారథి తదితరలు పాల్గొన్నారు.

వీఆర్ పురం: కుందులూరు పంచాయతీలో సర్పంచ్ బంధం జయ అధ్యక్షతన గురువారం జరిగిన వైఎస్సార్‌సీపీ నాయకుల సమావేశంలో పార్టీ మండల కన్వీనర్ మాదిరెడ్డి సత్తిబాబు మాట్లాడుతూ జగనన్న ఐదేళ్ల పాలనలో అమలుచేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులపై పార్టీ శ్రేణులు ఇంటింటికీ విస్తృతంగా ప్రచారం చేయాలని కోరారు. జేసీఎస్ మండల ఇన్‌చార్జ్ సత్యనారాయణ, ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు చిక్కాల బాలు, సర్పంచ్ పిట్టా రామారావు, నాయకులు గంగులు, మురళీ, గౌతమ్, రాజు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ గెలుపే అందరి లక్ష్యం



మాట్లాడుతున్న పార్టీ యువజన విభాగ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెట్టి వినయ్

అరకులోయ రూరల్: మండల కేంద్రంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో గురువారం మండల పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో పార్టీ యువజన విభాగ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెట్టి వినయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు సమన్వయంగా పనిచేయాలన్నారు. జగనన్నను మళ్లీ సీఎం చేయడమే లక్ష్యంగా కృషి చేయాలన్నారు. అరకు పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ తనూజారాణి, ఎమ్మెల్యే అభ్యర్థి రేగం మత్స్యలింగంలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. మండల పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్‌కుమార్, యువజన విభాగ జిల్లా అధ్యక్షుడు కిరణ్‌కుమార్, ఎస్టీ సెల్ జిల్లా మాజీ అధ్యక్షుడు అశోక్‌కుమార్, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రమేష్, మండల పార్టీ మాజీ అధ్యక్షుడు గాసి, ఎంపిటీసీ సభ్యుడు ఆనంద్‌కుమార్, నాయకులు పాల్గొన్నారు.

ప్రశాంత పోలింగ్‌కు సహకరించండి



మద్దులబంధలో స్థానికులతో మాట్లాడుతున్న సీఐ రమేష్



ప్రత్తిపాకలో ఓటు ప్రాధాన్యతను వివరిస్తున్న తహసీల్దార్ సయ్యద్ మౌలానా ఫాజిల్

ముంచంగిపుట్టు: కుమడ పంచాయితీ మద్దులబంధ గ్రామంలో గురువారం జి.మాడుగుల సీఐ రమేష్ సందర్శించారు. గ్రామ గిరిజనులతో మాట్లాడి ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించారు. సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రజలంతా సహకరించాలన్నారు. ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. సమస్యాత్మక కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా, ఎన్నికల కోడ్ ఉల్లంఘించినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎస్ఐ రవీంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

వీఆర్ పురం: ప్రత్తిపాక గ్రామంలో తహసీల్దార్ సయ్యద్ మౌలానా ఫాజిల్ గురువారం పర్యటించి, స్థానికులకు ఓటు హక్కు ప్రాధాన్యతను వివరించారు.ఆయన వెంట సిబ్బంది ఉన్నారు.

ఘనంగా విగ్రహాల ఊరేగింపు



ఉత్సవ విగ్రహాల ఊరేగింపులో భక్తులు

పాడేరురూరల్(హుకుంపేట): పట్టణంలోని సుంద్రుపుట్టు రామాలయంలో శ్రీ రామనవమి ఉత్సవాలు గురువారంతో ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా సీతారాముల ఉత్సవ విగ్రహాలను పల్లకిలో ఊరేగించారు. ఊరేగింపులో థింసా నృత్యాలు, దేవతామూర్తుల వేషధారణ ఆకట్టుకున్నాయి.

భక్తులకు అన్నసమారాధన

చింతపల్లిరూరల్: మండల కేంద్రంలోని రామాలయం వద్ద గురువారం భారీ అన్నసమారాధన నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో వచ్చి ప్రసాదం స్వీకరించినట్టు కమిటీ సభ్యులు తెలిపారు. సత్తిబాబు, రమణ, రమణమూర్తి, రమణ, బేతాళుడు, వినాయకరావు పాల్గొన్నారు.

ఠారెత్తిస్తున్న ఎండలు

ముంచంగిపుట్టు: మండల కేంద్రంలో ఉదయం 10 గంటల నుంచే ఎండ ఠారెత్తించింది. ఉక్కపోతతో పిల్లలు, వృద్ధులు ఇబ్బందులు పడ్డారు. అత్యవసర పనుల మీద బయటకు వచ్చిన వారు గొడుగుల నీడలో రాకపోకలు సాగించారు. శీతల పానీయాలు, కొబ్బరి బొండాలకు డిమాండ్ నెలకొంది.